క్లుప్తంగా

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జేఏసీ నేతలు

సిద్దిపేటకమాన్: ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేత యాదగిరి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లో ఈ నెల 12న జేఏసీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సత్తయ్య, మల్లేశం, రేణుక, నందిని పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు


పుస్తకాలను అందిస్తున్న వేదకుమార్

దుబ్బాకటౌన్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తకాలతో జ్ఞాన సముపార్జన చేయవచ్చని బాల చెలిమి చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్ వేద కుమార్ అన్నారు. రాయపోల్ మండలం అనాజీపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు సహకరించిన వేదకుమార్, బాల చెలిమి గ్రంథాలయ నిర్వాహకులు కైజర్, అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ నిర్మల, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఒడ్డెర కాలనీలో వైద్య శిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మాధురి

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని చిలాపూర్ పల్లె శివారులోని ఒడ్డెర కాలనీలో బెజ్జంకి పీహెచ్‌సీ వైద్యాధికారి మాధురి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు రక్త పరీక్షలు నిర్వహించారు. పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సులోచన, కార్యదర్శి శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బీజేఆర్ చౌరస్తాలో సూచిక బోర్డు ఏర్పాటు



బీజేఆర్ చౌరస్తా వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేస్తున్న చిత్రం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో తరుచు ప్రమాదాలు జరుగుతున్నందున, వాహనదారులు ముందు జాగ్రత్త తీసుకునే వీలుగా ప్రమాద సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. సోమవారం పట్టణానికి చెందిన 39వ వార్డు కౌన్సిలర్ దీప్తి, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడుపరాదన్నారు.

యోగా పోటీల్లో రాణించిన క్రీడాకారులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): నిర్మల్ జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా జరిగిన 6వ తెలంగాణ రాష్ట్ర యోగా చాంపియన్‌షిప్ పోటీల్లో సబ్ జూనియర్, జూనియర్ యోగాసన క్రీడా పోటీల్లో యోగా క్రీడాకారులు రాణించారని, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్ తెలిపారు. ఈ పోటీల్లో సిద్దిపేట క్రీడాకారులు మొత్తం 7 బంగారు పతకాలు, 3 వెండి, 1 కాంస్యం సాధించి సత్తా చాటారన్నారు. కాగా జిల్లాకు చెందిన ఏడుగురు యోగా క్రీడాకారులు జాతీయ స్థాయికి అర్హత సాధించారన్నారు. జూనియర్ పోటీలు సెప్టెంబర్ 28 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో, సబ్ జూనియర్ పోటీలు నవంబర్‌లో మహారాష్ట్రలో జరగనున్నాయని తెలిపారు.

ఎరువు కోసం రోడ్డెక్కిన రైతులు

అదే నిరీక్షణ.. అదే గోస

కొండపాక(గజ్వేల్): దుబ్బాకటౌన్ /బెజ్జంకి(సిద్దిపేట)/ నంగునూరు(సిద్దిపేట)/ సిద్దిపేట రూరల్ / దౌల్తాబాద్ (దుబ్బాక) / మిరుదొడ్డి(దుబ్బాక): సిద్దిపేట జిల్లాలోని పలు మండలాల్లో యూరియా కోసం అన్నదాతలు ఎరువుల కోసం దుకాణాల ఎదుట నిరీక్షించారు. యూరియా బస్తాలను అధికార పార్టీ నాయకులకు దొంగచాటుగా అప్పగిస్తున్నారని రైతులు ఆరోపిస్తూ కుకునూరుపల్లిలో ఆగ్రోస్, డీసీఎంఎస్‌ల దుకాణాల ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. కాగా రాయపోల్, బెజ్జంకి, దౌల్తాబాద్, మిరుదొడ్డి, చిన్నకోడూరు, అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రాల్లో రైతన్నలు ఎరువుల దుకాణాల ఎదుట, రోడ్డెక్కి రాస్తారోకో, ధర్నాలు చేశారు. అలాగే బెజ్జంకిలో యూరియా ఎప్పుడు వస్తుందో తెలియక సహకార సంఘం వద్ద రైతులు చెట్టు కొమ్మలు, టవల్స్, ఇటుకలను క్యూలైన్‌లో పెట్టి నిలుచున్నారు. టోకెన్ విధానాన్ని తీసివేయాలని నంగునూరులో రైతులు రాస్తారోకో నిర్వహించారు. సిద్దిపేట మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో పోలీసులకు, రైతులకు స్వల్ప తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. పలు మండలాల్లో ఆందోళనలతో వాహనాలు నిలిచి పోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది క్లియర్ చేశారు.


నంగునూరు(సిద్దిపేట):నంగునూరులో రాస్తారోకో చేస్తున్న రైతులు


దుబ్బాకటౌన్: రాయపోల్‌లో ధర్నా నిర్వహిస్తున్న రైతులు


బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి గ్రోమోర్ కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు


సిద్దిపేటరూరల్: రోడ్డుపై బైఠాయించిన రైతులతో మాట్లాడుతున్న సీఐ శ్రీను


కోడూరు(సిద్దిపేట):చిన్నకోడూరులో ఆగ్రోస్ ముందు రైతుల నిరసన


హుస్నాబాద్: రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేంద్రం తీరుపై కాంగ్రెస్ కన్నెర్ర

ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దహనం

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు యూరియా సమస్యను పరిష్కరించాలంటూ రాస్తారోకో చేసి ప్రధాని మోదీ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. యూరియాను బీజేపీ పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఆందోళన కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు ముత్యాల సంజీవ్‌రెడ్డి, ప్రభాకర్, భానోతు భాస్కర్‌నాయక్, డైరెక్టర్లు రవీ, శ్రీనివాస్, నాయకులు, హుస్నాబాద్‌లో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ చందు, నాయకులు రవీందర్, హుస్సేన్, కోహెడలో ధర్మయ్య, రవీందర్, సుధాకర్, ఏఎంసీ చైర్మన్ నిర్మల, జయరాజ్, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేటలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


కోహెడ(హుస్నాబాద్): ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

జర్నలిస్టుల కృషి ఎనలేనిది

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

గజ్వేల్: ప్రజా సమస్యల పరిష్కారంలో మెతుకు సీమ జర్నలిస్టుల కృషి ఎనలేనిదని, ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన చరిత్ర వారిదని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాత్రి గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్‌లో నిర్వహించిన గజ్వేల్ ప్రెస్‌క్లబ్ రజతోత్సవం రెండో సెషన్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 25 ఏళ్ల కింద మెతుకుసీమలో దారుణమైన పరిస్థితులుండేవని గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేసే వారిపై ప్రభుత్వాల నిర్బంధం తీవ్రంగా ఉండేదని, ఇలాంటి సందర్భంలో జర్నలిస్టులు వారికి అండగా నిలిచారని చెప్పారు. ప్రత్యేకించి జర్నలిస్టులు విరాహత్‌అలీ, రామలింగారెడ్డి ప్రాణాలకు తెగించి పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కే.విరాహత్‌లీ, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

ఘనంగా అక్షరాస్యత దినోత్సవం

బెజ్జంకి(సిద్దిపేట): అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జంకి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. నిరక్షరాస్యత నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హెచ్‌ఎం శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరాచారి, శ్రీవిద్య, మంజుల, సంతోష్ పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా విద్యాశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకై విద్యార్థులలో చైతన్యాన్ని పెంపొందించడానికి విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. వీటితోపాటు అక్షరాస్యత ప్రాముఖ్యతపై అవగాహన కోసం జిల్లా స్థాయి వ్యాసరచన, నినాదాలు తయారీ, పోస్టర్ డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్, ప్రధానోపాధ్యాయుడు మనోహర్ ప్రశంస పత్రాలు, బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మామిడి పూర్ణచందర్, మహేంద్ర చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇబ్రహీంనగర్‌లో విద్యార్థుల ర్యాలీ

సంపూర్ణ అక్షరాస్యతకు కృషి

దుబ్బాకటౌన్: రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ నిర్వహించి చదువుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

అక్షరాస్యతపై అవగాహన

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో అక్షరాస్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీశ్, పీడీ ప్రవీణ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యా వలంటీర్లను నియమించాలి

దుబ్బాకటౌన్: ప్రభుత్వ పాఠశాలలో ప్రమోషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుల స్థానాల్లో విద్యా వలంటీర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్కావెంజర్ల, ఆర్ట్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుల నాలుగు నెలల జీతాలను, అమ్మ ఆదర్శ పాఠశాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహా రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, రాజు, శివాజీ, జానకీరాములు, సతీశ్ రెడ్డి, సాదత్ అలీ, కనకరాజు, తదితరులున్నారు.


సభ్యత్వ నమోదు చేస్తున్న రవీందర్ రెడ్డి

బాధ్యతల స్వీకరణ

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట, మద్దూరు మండలాల్లోని వివిధ రెవెన్యూ క్లస్టర్లకు కేటాయించిన గ్రామ పాలన అధికారులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ ఏజీ రహీం, మధుసూదన్ తెలిపారు. మద్దూరు మండలంలో అన్నబోయిన అంజయ్య, సమ్మయ్య, సునీల్, ఆరే రవి, బోనగిరి శ్రీరాములు, దూల్మిట్టలో వాసాల కృష్ణ, వెంకటేశ్, సాంబరాజు, వసంత, వెంకటేశ్ జీపీవోలుగా బాధ్యతలు స్వీకరించారు.

సేవా గుణం అలవర్చుకోవాలి

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఎంఈఓ అంజాగౌడ్ అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే గ్రామానికి చెందిన దేశ సైనికులు నవీన్, అజయ్ సహకారంతో సోమవారం స్కూల్ షూస్‌లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లేశం గౌడ్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ బాలమణి, టీచర్లు రవీందర్‌రెడ్డి, రేణు, మానస, కవిత, శ్రీరాం యూత్ అధ్యక్షుడు శివకుమార్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్‌లో చేర్చకపోవడంపై..

ఎమ్మెల్యే పల్లా ఆగ్రహం



కొమురవెల్లి(సిద్దిపేట): ప్రభుత్వం ఇటీవల ఆలయాల అభివృద్ధిపై విడుదల చేసిన మాస్టర్ ప్లాన్‌లో కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం లేకపోవడంపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. కానీ ప్రతి యేట మల్లన్న ఖజానా నుంచి సుమారు రూ.6 కోట్లు సీజీఎం రూపంలో సర్కారు పన్ను వసూలు చేస్తున్నప్పటికీ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చోటు ఇవ్వకపోడం దారుణమన్నారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన ఈ పవిత్ర క్షేత్రాన్ని విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని వాఖ్యానించారు.

డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి

బుస్సాపూర్ గ్రామస్తుల ఆందోళన

సిద్దిపేటరూరల్: సిద్దిపేట మున్సిపాలిటీకి చెందిన డంపింగ్ యార్డ్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే తొలగించాలని బుస్సాపూర్ గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామ శివారులో ఉన్న డంపింగ్ యార్డు ముందు వాహనాలను లోపలికి రాకుండా అడ్డుగా కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డంపింగ్ యార్డు వల్ల తమ గ్రామ చెరువులు , విలువైన భూములు కలుషితం అవుతున్నాయన్నారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో సదానందం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, రూరల్ ఎమ్మార్వో స్వామి, రూరల్ సీఐ శ్రీను, ఎస్సై రాజేశ్ అక్కడికి చేరుకుని సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.


రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, రైతులు

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


ములుగు(గజ్వేల్): సన్మానం పొందిన ఉపాధ్యాయులు

నంగునూరు(సిద్దిపేట) / సిద్దిపేటరూరల్ / బెజ్జంకి(సిద్దిపేట)/ వర్గల్(గజ్వేల్)/ ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/ములుగు(గజ్వేల్): జిల్లాలో టీచర్స్‌డేను పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను పలు స్వచ్ఛంద సంస్థలు , విద్యార్థులు తదితరులు సోమవారం సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అక్కేనపల్లి మోడల్‌స్కూల్ అధ్యాపకురాలు రజినితోపాటు ఉపాధ్యాయులను, సిద్దిపేట మండల పరిధిలోని రాఘవాపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బాల్‌రాజు , వనిత, బెజ్జంకి ఎంఆర్‌సీ కార్యాలయంలో ఉపాధ్యాయులను ఎంఈఓ, వర్గల్ మండలం మజీద్‌పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బద్దిపడగ రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డిని, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సన్మానించారు. ములుగు మండలం క్షీరసాగర్‌లోని హంస హోమియోపతి మెడికల్ కళాశాల ప్రాంగణంలో కేబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఈఓ ఉదయ్‌భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయులను సన్మానించారు. 200 మంది ఉపాధ్యాయులకు తలపాగ ధరింపజేసి, మెమెంటోలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న, ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి, క్షీరసాగర్ కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, పీఆర్‌టీయు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, వలీ అహ్మద్, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నరేందర్, టీపీటీఎఫ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


నంగునూరు(సిద్దిపేట): అధ్యాపకులకు మెమెంటోలు అందజేసిన విద్యార్థులు


సిద్దిపేటరూరల్: బాల్‌రాజును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త వార్తలు

◆ **మందుబాబులకు జరిమానా**

గజ్వేల్‌రూరల్: మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి పేర్కొన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన చౌరస్తాల వద్ద ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీల్లో 39 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ఎదుట హాజరు పర్చగా విచారణ అనంతరం 39 మందికి మొత్తం రూ.39వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

◆ **నాణ్యమైన భోజనం అందించాలి**

దుబ్బాకరూరల్: మండలంలోని హబ్సిపూర్ గ్రామంలో గల మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మెను ప్రకారం స్నాక్స్ అందించాలని అధికారులకు సూచించారు.

◆ **ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..**

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి పైలెట్ గ్రామంతో పాటు, కూడవెల్లి, రుద్రారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణాలను మరింత వేగంతం చేయాలని అధికారులకు, లబ్ధిదారులకు సూచించారు. తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ జహారుద్దీన్, ఎంపీఓ బాలజీ, హౌసింగ్ ఏఈ భవాని, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

◆ **ఓటరు జాబితాలో సవరణకు అవకాశం**

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటరు జాబితాలపై అభ్యంతరాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటరు జాబితాలు, పోలింగ్ బూత్‌ల ఏర్పాటుపై రాజకీయ పార్టీలతో సమీక్షించారు. ఓటరు జాబితాలో తప్పులకు అర్జీలను స్వీకరించి సవరిస్తామన్నారు.

◆ **మాల మహానాడు నాయకులు అరెస్టు**

మిరుదొడ్డి(దుబ్బాక) / మద్దూరు(హుస్నాబాద్)/గజ్వేల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని జాతీయ మాల మహానాడు పిలుపునిచ్చింది. సోమవారం భూంపల్లి పోలీసులు ముందస్తుగా మిరుదొడ్డి, మద్దూరు, గజ్వేల్ మండలాల పరిధిలోని మాల మహానాడు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

◆ **సీసీలతోనే నేరాల నియంత్రణ**

అక్కన్నపేట(హుస్నాబాద్): సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ జరుగుతుందని హుస్నాబాద్ ఏసీపీ సదానందం అన్నారు. అక్కన్నపేట మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం 9 సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సీసీలు ఉన్న గ్రామాల్లో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదన్నారు. అలాగే రాత్రింబవళ్లు 24గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సాంబరాజు, ఎస్ఐ చాతరాజు ప్రశాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

◆ **10న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తాం**

సిద్దిపేటఅర్బన్: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి ఈ నెల 10న తుది జాబితాను ప్రచురిస్తామని అర్బన్ మండల ఎంపీడీఓ మార్టిన్ రూథర్‌ఫోర్డ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్‌ల జాబితా అభ్యంతరాల స్వీకరణ కోసం సమావేశం నిర్వహించారు. మిట్టపల్లి ఎంపీటీసీ పరిధిలో ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, రెండు స్థానాలుగా విభజించాలని సూచన రాగా విభజనకు సరిపడా ఓటర్లు లేకపోవడం వల్ల విభజన సాధ్యం కాదని ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ నాగేశ్వర్‌రావు, సిబ్బంది రాజు, శ్రీరాంరెడ్డి, సీపీఐ ప్రతినిధి బన్సీలాల్, తదితరులు పాల్గొన్నారు.

◆ **ముగిసిన ఎస్జీఎఫ్ క్రీడలు**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిద్దిపేట అర్బన్ మండల స్థాయి క్రీడలు సోమవారం ముగిసాయి. ఈ క్రీడా పోటీలు సిద్దిపేట అర్బన్ మండల విద్యాశాఖ అధికారి రాజ ప్రభాకర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి పాతూరి సుజాత ఆధ్వర్యంలో జరిగాయి. విజేతలకు ఎంఈవో రాజ ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి సుజాత బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సువర్ణ, లత, సంతోషి పాల్గొన్నారు.